06ATP01_06ATP01.qxd 01-09-2024 PM 10:31 Page 1



## ఉపాధ్యాయ వృత్తి పూర్వజన్మ సుకృతం

- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సంగప్ప



ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఉపాధ్యాయుడు సంగప్ప

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం పూరజన్మ సుకృతమని, ఉత్తమంగా బోధించి విద్యార్థులను అదర్శంగా తీర్చిదిద్దితే జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని, నాలుగు గోడల మధ్య భారత నిర్మాతలను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకునే అవకాశం ఉపాధ్యాయునికే ఉంటుందని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సంగప్ప పేర్కొన్నారు. స్థానిక శ్రీ సరస్వతీ విద్యామందిరంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ ముగింపు సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులను ఉన్నస్థితి నుండి ఉన్నతస్థితికి ఎదగాలంటే ఉపాధ్యాయుడు కూడా మంచి శిక్షణతో బోధకుడుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విద్యామందిరం ప్రధానాచార్యులు కరణం తిరుమలరావు అధ్యక్షత వహించగా, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ మేడా ప్రసాద్, నాగభూషణం, నరసింహమూర్తి, రంజిత్‌కుమార్, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి





తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఓపిఎఫ్ పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెన్షన్ విద్రోహ చీకటి దినంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిరసన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేశులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా జోనల్ సీనియర్ నాయకులు వెంకటేశులు మాట్లాడుతూ ఓపిఎస్ విధానాన్ని రద్దు చేసి, సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ అంటూ పేర్లు మార్చి ప్రభుత్వాలు రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలను మోసం చేస్తూనే ఉన్నాయని, సంఘటితంగా పోరాటం చేస్తే తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావని అన్నారు. జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేశులు మాట్లాడుతూ కోర్టులు కూడా ఉపాధ్యాయ ఉదో యగులకు పెన్షన్ అనేది హక్కని పేర్నొన్నా పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ పెట్టుబడుల కోసం ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను పట్టించుకోవడం లేదన్నారు. అందుకే పోరాటాలు చేస్తే తప న్న న్యాయం జరగదని పేర్కొన్నారు. ఈ కార్యర్రకమంలో ఎపిటిఎఫ్ నాయకులు బొమ్మయ్య, పాతిరెడ్డి, బాల రామమోహన్, రవి, నాగరాజు, బాలా ప్రసాద్, జగదీష్, కృష్ణ, ఈరన్న, అరు మండలాల అద్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రమేష్, విజయ్‌కుమార్, మురళి, రామకృష్ణ, ప్రభాకర్, ఎర్రిస్వామి, సంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా షాదీమహల్

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



షాదీమహిల్‌లో మద్యం,వాటర్ బాటిళ్లతో అపవిత్రమైన దృశ్యం

పట్టణ సమీపంలోని దొడగట్ట రోడ్డులో ఉన్న షాదీమహల్ ముస్లిం సోదరుల వివాహాలకు, ఇతర శుభ కార్యక్రమాలకు ఉపయోగపడుతూ ఉండేది. అలాంటి షాదీ మహల్ ఊరి చివరను మూలన ఉండటం తో అసాంఘిక కార్యక్రమా లకు అడ్డాగా మారి, మందు బాబులకు నిలయంగా మారిందనేరీతిలో ఎక్కడ చూసినా మద్యం బాటిల్లు, వాటర్‌బాటిళ్లతో కనిపిస్తోంది. ఇటీవల షాదీమహల్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎంపిక కాబడిన రెహమాన్ అదివారం షాదీఖానా భవనాన్ని పరిశీలించి మద్యం బాటిళ్లు విసిరివేసి ఉన్న వైనం పట్ల తీవ్ర అవేదన వ్యక్తం చేస్తూ పవిత్రమైన షాదీమహల్‌ను అపవిత్రం చేయడం పట్ల అగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రెహమాన్ షాదీఖానా పరిస్థితులను చక్కదిద్ది పూర్వవైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముస్లింమత పెద్దలు ముస్లిం సోదరులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

## హాస్టల్‌ను తనిఖీ చేసిన తహశీల్దార్,ఎంపిడీఓ



విధ్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతీగృహంను అదివారం తహశీల్దార్ సుమతి ఎంపిడీఓ దాసానాయక్, అర్ఐ నాగిరెడ్డితో కలిసి తనికీచేశారు. విధ్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని విధ్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం విధ్యార్థులు బసచేసేచోటును పరిశీలించారు విధ్యార్ధులకు తాగునీరు బాత్‌రూంలలో పరిశుబ్రతను పరిశీలించారు. అనంతరం ఎంపిడీఓ దాసానాయక్, హౌసింగ్ ఏఈ చైతన్యతో కలిసి మండల కేంద్రంలోని వర్షానికి దెబ్బతిన్న ఇంటిపై కప్పును పరిశీలించారు కూలడానికి సిద్ధంగావున్న పైకప్పుపైకింద పడుకోకువడా వుండాలని కుటుంభ సభ్యులకు సూచించారు.

## ఉరవకొండలో విరబూసిన బ్రహ్మకమలం

**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



పట్టణంలోని 10వ వార్డు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం సమీపంలో నివశించే సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసులు ఇంట్లో అరుదైన బ్రహ్మ కమలం విరబూసింది. ఆదివారం బ్రహ్మకమలం విరమూసిన వెంటనే కుటుంబ సభ్యులు కమలానికి పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలాలపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమాలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మోక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ మోక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని చెబుతారు.

## రాబోవు నాలుగు రోజుల్లో భారీ వర్ష సూచనలు

- ముందస్తు చర్యలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి

**రాయదుర్గం, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**



ముందస్తు చర్యలు చేపడుతున్న మున్సిపల్ కమీషనర్

రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్ష సూచనలు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్, ప్లానింగ్, అమనటి సెక్రెటరిలతో ఆయన సమావేశం నిర్వహించి పట్టణంలోని హోల్టింగ్స్‌ను పరిశీలించి, అత్యవసర పనుల నిమిత్తం జేసిబి తో సత్యనారాయణస్వామి గుడి ఏరియా వద్ద ఉన్న ప్రధాన కాలువకు పూడికతీత పనులు చేపట్టారు. అనంతరం ఆదివారం ఉదయం పట్టణంలోని ముంపు ప్రాంతాలైన మధు టాకీస్ ఏరియా, పుట్టపర్తితోట, సీతమ్మ కుంట, సత్యనారాయణస్వామి టెంపుల్, కొలిమి వీధి, చికెన్ మార్కెట్ తదితర ప్రాంతాలను పరిశీలించి ముందస్తు చర్యల్లో భాగంగా అక్కడ జరుపుగుతున్న శానిటేషన్ యాక్టివిటీస్ పనులను పరిశీలించారు. రాబోవు భారీ వర్షాల సూచన ఉన్నందున వార్డు పరిధిలోని కాలువలలో వఉన్న పూడికను మరియు బ్లాక్స్‌ను ఎప్పటికప్పుడు తీసివేయాలని శానిటేషన్ సెక్రెటరి మరియు శానిటరీ ఇన్స్పెక్టర్‌కు సూచనలు చేశారు. పురపాలక సంఘం కార్యాలయం నందు కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశా మన్నారు. పట్టణ ప్రజలు వర్షం వచ్చినప్పుడు సమస్యలు ఇబ్బందులు ఏమైనా ఎదురైతే మొబైల్ నెంబర్ 9154566253కి కాల్ చేయాలన్నారు. పట్టణ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## ఆర్ఎస్‌వైఎఫ్ నూతన కమిటి ఏర్పాటు



ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటి సభ్యులు

**కణేకల్లు, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**

కణేకల్లు మండలంలోని బీసీ హాస్టల్ నూతన కార్యవర్గ సభ్యుల సమితి ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శాంతరాజ్ మాట్లాడుతూ జిల్లా నాయకుల ఆదేశాల మేరకు బీసీ హాస్టల్ నూతన కమిటి ఏర్పాటు చేశామని తెలియజేశారు. అద్యక్షుడు ప్రకాష్, ఉపాద్యక్షుడు తరుణ్, కార్యదర్శి అఖిల్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, హాస్టల్ కార్యవర్గ సభ్యులుగా అనిల్, ఓబులేషు, శశి, ధనుంజయ, మనోజ్, ప్రదీప్, శివప్రసాద్, జస్వంత్, మధు, కమిటి సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం తోటి విద్యార్థులతో విద్య బోదన మరియు భోజన వసతి, పరిశుబ్రత గురించి, మరుగుదొడ్ల శుబ్రత గురించి తోటి విద్యార్థులతో చర్చించారు. తోటి విద్యార్థులు యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. బీసీ హాస్టల్‌లో అల్పాహారం సీన్వకరించి తోటి విద్యార్థులతోనే రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న బాలకృష్ణ అభిమానులు



కేక్‌కట్ చేస్తున్న బాలకృష్ణ అభిమానులు...

**రాయదుర్గం, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**

సినినటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినిమా ఇండస్ట్రీకి వచ్చి 50సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా పట్టణంలోని బాలకృష్ణ అబిమానులు ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కేక్‌కట్‌చేసి సంభరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా పట్టణాద్యక్షుడు ఎన్.సత్యనారాయణ, ఉపాద్య క్షులు ఎం.సతీష్‌లు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ 1974 ఆగస్టు 30వ తేదీన వెండి తెరకి తాతమ్మ కల సినిమాతో పరిచయమయ్యాడన్నారు. అనంతరం భగవంత్‌కేసరి సినిమా వరకు 2024 ఆగస్టు 30వ తేదీ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. మా అభిమాన హీరో నందమూరి బాలకృష్ణ మరెన్నో సినిమాలు తీసి, మరిత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అభిమానుల గుండెల్లో నందమూరి బాలకృష్ణ చిరస్థాయిగా నిలిచి పోతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ ప్రెసిడెంట్ ఎన్.సిద్దప్ప, గుమ్మఘట్ట ప్రెసిడెంట్ బి.గుడ్లయ్య, వైస్ ప్రెసిడెంట్ సత్తి, కణేకల్లు ప్రెసిడెంట్ బాలకృష్ణ, డీహీరేహాళ్ పరమేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసన



నిరసన చేస్తున్న ఉద్యోగులు

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ సిస్టంను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమలు పరచకూడదని, సిపిఎస్ ఉద్యోగులకు చీకటి రోజుగా ఉండిపోయిందని సిపిఎస్ సంఘం ప్రధాన కార్యదర్శి కూన గంగాధర తెలిపారు. ఆదివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను అమలు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజుగా మిగిల్చడం జరిగిందన్నారు. కావున ఈ రోజుని సిపిఎస్ సంఘం డి.హీరేహాళ్ మండల శాఖ పరంగా ఎనిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నడ సంఘం ప్రధాన కార్యదర్శి బి.ఇరాలప్ప, నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు లక్క శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శి అగసర అయ్యన్న, ఉద్యోగులు మఠం శశిధర్, గంజి బసన్న, వన్నురప్ప, యంబా కృష్ణ, హుసేని, అరుణ్కుమార్, నాగేష్, చంద్ర, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలి



హంద్రీనీవా కాలువ వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

**గుంతకల్లు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిర్మాణంలో వున్న అన్ని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న రైతుల కోర్కెల దినం సందర్బంగా ఆ సంఘం నియోజకవర్గం కార్యదర్శి రామాంజినేయులుయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని జి.కొట్టాల గ్రామం వద్ద హంద్రీనీవా కాలువను వారు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్బంగా ప్రకటించిన ప్రతి రైతుకు 20 వేల రూపాయల తక్షణసాయం అందించాలన్నారు. రైతులకు రుణ విమోచన చట్టం తెచ్చి ఏకకాలంలో రుణమాఫీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం 2022ను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు దేవేంద్ర, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వివాహిత మృతి

**గుత్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



మృతి చెందిన సజాతమ్మ (ఫైల్‌ఫోటో)

పట్టణానికి చెందిన గుత్తిచెరువు తాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ టిడిపి నేత కేశవనాయుడు సతీమణి సుజాతమ్మ ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. తన ఇంటిలో బాత్‌రూంలో హీటర్ వినియోగించుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైంది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమె మరణం పట్ల గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, తెలుగుయువత కన్వీనర్ సుధాకర్‌నాయుడు, కమ్మసంఘం అధ్యక్షులు బోర్‌వెల్ నాగరాజు, మాజీ పట్టణ, అధ్యక్ష, కార్యదర్శులు కోనంకి కృష్ణ, భాస్కర్‌స్వామి, మాజీ కౌన్సిలర్ సుంకన్నయాదవ్, మాజీ సర్పంచు గోవిందు, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మాజీ సర్పంచు హుసేన్‌పీరా, టిడిపి, బిజెపి, జనసేన నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

## గుత్తిలో ఏపిటిఎఫ్ ధర్నా



ఉపాధ్యాయులు ధర్నా చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

సిపిఎస్ విద్రోహ దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రవేశపెట్టిన యుపిఎస్ పెన్షన్ విధానానికి నిరసనగా ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ యుపిఎస్ వద్దు సిపిఎస్ ముద్దు, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ లతకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సయ్యద్‌బాష, లక్ష్మణ్, దాదా, కిరణ్, నూర్, ప్రదీప్, బాలరాజు, కోదండ, వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్.. దిగ్విజయంగా 60 రోజులు పూర్తి

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



డిఎస్సీ కోచింగ్ నిర్వహణ దృశ్యాలు

కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా డియస్సీ కోచింగ్ సెంటర్ నేటితో 60 రోజులు పూర్తి చేసుకుంది. స్టేట్ ప్రేమ్ ఫ్యాకల్టీ టీంతో కోచింగ్ ఇప్పించారు. ఈ విషయంలో సెంటర్ నిర్వహణపై ఎమ్మెల్యేపై ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. కోచింగ్‌తో పాటు మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేయడం విశేషం. రోజు వెయ్యి మందికిపైగా నిరుద్యోగులు కోచింగ్‌కు వస్తున్నారు. రోజువారి ప్రతిభ మెరుగు పర్చడానికి మెగా టెస్ట్‌లు పెట్టడం కూడా ఇక్కడ జరగబోతోంది.

## బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఆదివారం నాడు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బి.అనంతకుమారి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొనానరు. ముఖ్య అతిథిగా ప్రోగ్రాం ఇంఛార్జ్ ఈ.భాగ్యలక్ష్మి గౌడ్, జోనల్ ఇంఛార్జ్ వనగొంది విజయలక్ష్మి, భూటీ బచావ్ బేటీ పడావ్ రాష్ట్ర కన్వీనర్ కె.మలిఖ్లశ్వరి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు చంద్రకళ, అరుణరెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఓలేటి రత్నమయ్య, ఎస్‌సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టం జయ మరియు పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆఫీస్ కార్యదర్శులు మరియు పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బిజెపి నాయకుల పిలుపు మేరకు ప్రతి గడప గడపకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు

**గుంతకల్లు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని మండల విద్యాధికారులు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల కారణంగా విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని వారు సూచించారు.

## ఘనంగా దివంగత మాజీ రాష్ట్రపతి డా॥ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ విగ్రహావిష్కరణ

-వజ్రకరూరు జెడ్పీ హైస్కూల్‌లో ఎస్ఎస్ఎల్‌సి 1956-69 విద్యార్థుల సమావేశం

-చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నదే ఉద్దేశమని వెల్లడి



దివంగత మాజీ రాష్ట్రపతి డా॥ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఎస్ఎల్‌సి 1956-69 పూర్వ విద్యార్థులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల కేంద్రంలోని కాటా వెంకటప్ప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం అపూర్వ ఘట్టం ఆవిష్కృతం అయింది. పాఠశాలలో 1956-59 మధ్య ఎస్ఎస్ఎల్‌సి చదివిన ఏడు పదుల వయసు దాటిన పూర్వ విద్యార్థుల సమావేశం, దివంగత మాజీ రాష్ట్రపతి డా॥ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోనలిసా ముఖ్య అతిధిగా, ఆత్మీయ అతిధులుగా మండల విద్యాధికారి-1 సి.ఎర్రిస్వామి, మండల విద్యాధికారి-2 యు.తిమ్మప్ప, ప్రధానోపాధ్యాయులు నాగేంద్రప్ప హాజరయ్యారు. ఈ సందర భంగా సీనియర్ పూర్వ విద్యార్థి, ట్రాన్స్‌కో విశ్రాంత ఎస్ఈ తిప్పయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గాదె మల్లికార్జున శాస్త్రి, పగడాల చంద్రశేఖర్, ఉల్లిగడ్డల చంద్రశేఖర్, గుదే హనుమప్ప, మారుకొండ నాగన్న, పట్టా ఖాజాపీరా, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొనకొండ్లలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

-మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన వడ్డే అశోక్. ఇన్‌సెట్‌లో వడ్డే అశోక్ (ఫైల్‌ఫోటో)



వడ్డే అశోక్ మృతదేహంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీవై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వడ్డే అశోక్ (29) ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘటనకు సంబంధించి పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...

బీటెక్ వరకు చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వర్క్ ఫ్రం హోమ్ పద్దతిలో చేస్తున్న అశోక్ ఉద్యోగంతోపాటు గ్రామంలో తండ్రి చేస్తున్న వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఈక్రమంలో 15 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో మిర్చి, కంది తదితర పంటలను సాగు చేస్తుండగా నష్టాలు రాగా పెట్టుబడి కోసం చేసిన 9 లక్షల రూపాయల అప్పులకు తోడు, సోదరి రాజేశ్వరి పెళ్లికి చేసిన అప్పు 3 లక్షలు తోడు కావడంతో దాన్ని ఎలా తీర్చాలని నిత్యం మదనపడే వాడని సమాచారం. అంతే కాకుండా చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలేసి 5 నెలలుగా మరో ఉద్యోగాన్వేషణలో సైతం ఉన్నాడని సమాచారం. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తితో అశోక్ ఆదివారం తెల్లవారు జామున ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి తల్లిదండ్రులు క్రిష్ణమూర్తి, లక్ష్మీదేవి, సోదరి ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలియగానే ఎమ్మెల్సీ, వై.శివరామి రెడ్డి గుంతకల్లు ఆసుపత్రిలో అశోక్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి

-సీపీఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున



**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చాలని, అర్హులైన తెల్లరేషన్ కార్డులు ఇచ్చి, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలన్న డిమాండ్‌తో సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ వరకు జరిగే దేశవ్యాప్త ఆందోళనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు ఉరవకొండ క్లాక్ టవర్‌వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయని, బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యవసరాలు, కూరగాయలు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు, ఏం తినేట్టు లేదన్నారు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందన్నారు. పేదల ఆదాయం పెరుగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోందన్నారు. అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసరాలను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెడుతోందని వాపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలని, ధరల స్థిరీకరణకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి సక్రమంగా వినియోగించాలని, కేరళ తరహాలో నిత్యవసర వస్తువులను సబ్సిడీ ధరలకే చౌక డిపోల ద్వారా అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, రేషన్ కార్డులకు ఈకేవైసీ ప్రక్రియ సులభతరం చేసి సరైన ఏర్పాటుచేసి, జనాభా గణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఉద్యాన రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



రైతుల పొలాల్లో పంటలను పరిశీలిస్తున్న ఉద్యాన వన శాఖ అధికారి గౌసియాబి

**కంబదూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

రాబోయే రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కంబదూరు మండల వ్యాప్తంగా ఉద్యానపంటలు సాగు చేసిన రైతులు ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి గౌసియాబి ఆదివారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. ప్రధానంగా టమోటా ఇతర పంటలకు వర్షాలు ఆగిన తర్వాత స్థూల, సూక్ష్మ పోషకాల పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా పంట పొలాల్లో నీరు నిలువ ఉండకుండా నీటిని బయటకు పంపే విధంగాడ్రైనేజీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండలంలో టమోటా, బొప్పాయి సాగు చేసిన రైతుల వద్దకు వెళ్లి సలహాలు, సూచనలు అందజేసినట్లు ఆమె తెలిపారు.

## ఎన్నాళ్లకెన్నాళ్లు ప్రధాన డ్రైనేజీ కాలువ

# అక్రమ కట్టడాలపై స్పందించిన మున్సిపల్ అధికారులు

**-డ్రైనేజీ అక్రమకట్టడాల కూల్చివేతపై ప్రశంసిస్తున్న పట్టణ ప్రజలు -కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి**



ప్రధాన డ్రైనేజ్ కాలువలో అక్రమ కట్టడాలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రదాన మురికికాలువ(డ్రైనేజీ' చాలా కాలంగా అక్రమణలకు, అక్రమ కట్టడాలకు గురి అవుతుంటే పట్టించుకున్న నాథులు, అధికారులు లేని సందర్భాలే ఎక్కువ.ఇటీవల డ్రైనేజీ కాలువలో అక్రమణతో నిర్మించిన అక్రమ కట్టడాలను స్థానిక మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమణలను కూల్చివేస్తున్న సంఘటన పట్టణంలో చర్చనీయాంశం అవుతోంది. స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు తీరును ప్రజలు హర్షిస్తున్నారు. అనంతపురం ప్రధాన రహదారిలోని డిగ్రీ కళాశాల వద్ద మలుపులో ఉన్న ప్రదాన డ్రైనేజీ కాలువ అక్రమణలతో కుచించుకుపోయి భారీ వర్షాలు కురిసిన సందర్భాల్లో డ్రైనేజీకాలువ నీళ్లన్నీ రోడ్డుకైకే కాదు సమీపంలోలని ఇళ్లలోకి, పవిత్రమైన శ్రీ షిర్డిసాయి దేవాలయంలోకి వరదలై పారిన సందర్భాలు ఇంకా సజీవంగానే ప్రజలకు గుర్తుండే ఉంటాయి.అంతేకాకుండా ఇళ్లలోని సిలిండర్లు, వంటింటి సామాన్లు కూడా డ్రైనేజీలోకి కొట్టుకువచ్చిన సంఘటనలు ఉన్నాయి ఈ ప్రధాన డ్రైనేజీ కాలువ పట్టణ పొలిమేరల్లోని సుబేదార్ చెరువు గుండా చాపిరి చెరువులో కలవాల్సి ఉంది.అయితన సుబేదర్ చెరువు అక్రమణలకు గురికావడంతో పెద్దఎత్తున రాజకీయ పోరాటం సాగింది.అంతేకాకుండా సుబేదార్ చెరువు ప్రాంతంఒలో మురికినీటి ప్యూరీవైయర్ ప్లాంటు ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితం అయినట్లు అరోపణలు ఉన్నాయి. మరో విశేషమేమంటే కళ్యాణదుర్గం పట్టణమంతా ఎత్తు ప్రాంతం కోట నుండి పేటలోని దిగువ ప్రాంతానికి విస్తరించి ఉంది. సాదారణంగా నీరు పల్లమెరుగు అన్నట్లు ఎత్తు ప్రాంతాలల నుండి పల్లపు ప్రాంతంలో ఉన్న నగరంలోని నీరంతా ఈ ప్రధాన మురికినీటి కాలువకు అనుసంధానం చేసే విధంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఎంతో అనుకూలంగా ఉంది. అయినా పట్టణంలోని కాలనీల్లో, ప్రధాన రహదారుల్లోనూ సరైన డ్రైనేజీల నిర్మాణాలు లేకపోవడంతో ఇళ్ల, హోటళ్ల నుండి వచ్చే నీటితో పాటు వర్షపు నీరు కూడా రోడ్లపైనే ప్రవహించడంతో కళ్యాణదుర్గం కాస్త 'కంపు'దుర్గంగా మారుతోందనేది ఇక్కడ గమనించాల్సి న అంశం.దీనికితోడు ఇటీవల కాలంలో రహదారుల విస్తరణ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన విస్తరణ రహదారులు డ్రైనేజీతో అనుసంధానం చేయకుండానే నిర్మించడంతో మురికినీటికి రోడ్డుపైకి రావడం మినహా మరో గత్యంతరం లేదు. పట్టణంలోని ప్రధాన టీ సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకూ మురికినీరు రోడ్డుపైనే ప్రవహించే దృశ్యాలు నిత్య దర్శనాలు.వాహనాల్లో వెళ్లే అధికారులు, ప్రజాప్రతినిదులు తమకెందుకులే అన్నధోరణిలోనే వెళుతూండటంతో దీన్ని పట్టించుకునే నాథులు లేకుండా పోయారనేది పట్టణ ప్రాంతవాసుల విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి.ఎన్నికలకు ముందు కంబదూరు బైపాస్ నుండి టీ సర్కిల్ వరకూ డబుల్ విస్తరణ రోడ్డును డ్రైనేజీ లేకుండా నిర్మిండమే కాకుండా అక్కడ,అక్కడ గ్యాప్‌లు వదలడంతో అ రోడ్డు వాహన ఛోదకులకు, పాదచారులకు సౌకర్యవంతంగా లేదనేని నిర్వివాదాంశం.ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పట్టణంలో డ్రైనేజీల అక్రమణలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజల అనారోగ్యాలకు, దోమల విస్తరణకు ప్రధాన కారణమైన మురికినీటిని పారద్రోలేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కాంట్రాక్టు రంగంలో విశేష అనుభవం,పేరు గడించిన స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మున్సిపాలిటీని సుందరీకరణతో పాటు మంచి అహ్లాదకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అలోచిస్తున్న నేపథ్యంలో ప్రదాన వీధుల్లో అక్రమణలు తొలగించి డ్రైనేజిలను నిర్మించడంతో పాటు పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటారని ప్రజలో ఎంతో విశ్వాసంతో ఎదురు చూస్తున్నారు.

## వైభవంగా తాజ్‌బాబా జన్మదిన వేడుకలు



అన్నదానం చేస్తున్న తాజ్‌బాబా శిష్య బృందం...

**పెనుగొండ, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**

పట్టణంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బాబా ఫక్రుద్దీన్ దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా జన్మదిన వేడుకలఉ అత్యంత వైభవంగా జరిగాయి. ఆదివారం పట్టణంలోఎని దర్గా ఆవరణంలోని చందన్ మహల్‌లో జన్మదిన వేడఉకలను ఆయన శిష్య బృందం ఘనంగా నిర్వహించారు. బాబా ఫక్రుద్దీన్(బాబాయ్యస్వామి)కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాజ్‌బాబాకు శిష్య బృందం మిత్రులు, శ్రేయోభిలాష్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆర్టీసి బస్టాండ్, దర్గా ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రైతులందరూ అప్రమత్తంగా ఉండండి

**- ఉద్యాన అధికారి ఎస్.మౌనిక**



రైతులతో మాట్లాడుతున్న ఉద్యాన అధికారి ఎస్. మౌనిక

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**

రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన అధికారిని ఎస్.మౌనిక రైతులకు సూచించారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బిఎన్‌హళ్లి గ్రామంలో ఉన్న రైతుల పొలాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుఅందరూ అప్రమత్తంగా ఉండాలని అధిక వర్షాల నుండి రైతులు పండించే పంటలను రక్షించుకోవాలని సూచించారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు అవసరమైతే పంట పొలాల చుట్టూ తాత్కాలిక డ్రైనేజీలను నిర్మించి అదనపు నీరును తరలించాలని సూచించారు. కూరగాయలు, పువ్వులు, పండ్లు వంటి సున్నితమైన పంటలను ప్లాస్టిక్ షీట్స్ లేదా ఇతర వస్తువులతో కప్పుతూ మరియు పొడవైన మొక్కలు లేదా బరువైన పండ్లు కలిగిన మొక్కలకు మద్దతు కోసం స్టేకింగ్ లేదా ట్రలీస్ పద్దతిని వాడాలని తెలిపారు. సున్నితమైన ఉద్యాన పంటలను కలిగి ఉన్న రైతులు వాటిని అధిక వర్షాల నుండి రక్షించుకునే విధంగా స్టోరేజ్ చేసుకోవాలని సూచించారు. పంట కోత చేసిన తర్వాత సురక్షితమైన చోటులో నిల్వ చేసుకోవాలని తెలియజేశారు. మిర్చి పంటలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## గుండెపోటుతో విద్యుత్ లైన్‌మెన్ మృతి

**అమరాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలో విద్యుత్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న చిట్నడుకు నాగరాజు గుండెపోటుతో మృతి చెందారు. విషయంన తెలుసుకున్న వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.వాగేష్ చిట్నడుకు గ్రామానికి చేరుకుని నాగరాజు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి అధైర్యపడకండని మనో ధైర్యం చెప్పారు. అదేవిధంగా జెడ్‌పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైసిపి నాయకులు యంజారప్ప, పేలుబండ ప్రసాద్, నారాయణ, ఆటో తిప్పయ్య, తదితరులు కూడా నాగరాజు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ట్రాన్స్‌కో ఎఇ సిద్ధేశ్వర, మండలంలో విధులు నిర్వహిస్తున్న లైన్‌మెన్లు మృతుడు నాగరాజు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలోని గుట్ట కింద పల్లిలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 3వ తేదిన జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లుప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా నైపుణ్య అధికారి ఖయ్యూం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ జాబ్ మేళాకు ఆరు కంపెనీల కొరకు ఉద్యోగమేల నిర్వహిస్తున్నామని, పదవ తరగతి, ఇంటర్, డిప్లమో, డిగ్రీ అదే విధంగా పిజి పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్నవారు అందరూ కూడా అర్హులేనని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు ఆధార్‌కార్డు, విద్య అర్హతల పత్రాలు తీసుకొని హాజరు కావాలన్నారు. వివరాలకు సెల్ 9182288465లో సంప్రదించాలని తెలిపారు.

## టిడిపి అధికారంలోకి రావడానికి బెంగళూరు ఫోరమ్ కృషి అభినందనీయం



బెంగళూరు కేంద్రంగా కర్నాటక టిడిపి ఫోరం సమావేశంలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల సమయంలో బెంగళూరు టిటిపి ఫోరం అందించిన సేవలు, చేసిన కృషి అభినందనీయమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. అదివారం బెంగళూరు నగరంలోని కెఅర్‌పురం ఎంటిబి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన బెంగళూరు టిడిపి ఫోరం 11వ వార్షికోత్సవ నవశకం కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మతో పాటు ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో బెంగళూరు టిడిపి ఫోరం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సందర్శించి ప్రజలను, ఓటర్లను ప్రభావితం చేసి,వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ విధానాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపి పట్ల ప్రజలను అకర్షితులు చేయడంలో ఎంతో కృషి చేసారన్నారు. ప్రజల అకాంక్షల మేరకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బాధ్యతతో పనిచేసి, ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రగతికి బాటలు వేసేలా తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సినీ రంగంలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న నందమూరి బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ పోస్టర్‌ను విడుదల చేసారు.

## కృష్ణాష్టమికి తరలిన యాదవ సోదరులు



కృష్ణాష్టమికి తరలివెళ్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్న యాదవ సోదరులు కృష్ణాష్టమివేడుకలను ఆదివారం రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు అగళి మండలంలో ఉన్న యాదవ సోదరులు భక్తి శ్రద్దలతో కృష్ణాష్టమి వేడుకలకు అగళి మండలం నుంచి తరలివెళ్లారు. మడకశిర యాదవ కల్యాణ మండపంలో కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను యాదవ సోదరులంతా ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. కృష్ణుడు జగద్గురువు అని భక్తులు ఉద్ఘాటించారు. కృష్ణుడు ఉచ్చరించిన భగవద్గీతను ఆచరిస్తే మనుషులకు స్వర్గం దొరుకుతుందని వక్తలు తెలిపారు. కృష్ణ ఉపదేశం వల్ల మానవాలి మనుగడ సాగిస్తుందని, సకల జీవ రాశులకు రక్షకృష్ణుడని దేశ వ్యాప్తంగా యాదవ జాతి వెలుగొందుతుందని ఎమ్మెల్యే రాజు అన్నారు. కృష్ణుడు ఉపదేశించిన గీతను మనము అనుసరించాలని, అదే జీవితంలో సార్థకత చేకూరుతుందని అన్నారు. కృష్ణం వందే జగద్గురు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి రాష్ట్రస్త తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి చిక్కప్పయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈరన్న, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ శివలింగప్ప, అనంతపురం తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ప్రొ.సదాశివరెడ్డి, యాదవ ట్రస్ట్ అధ్యక్షులు రాధాకృష్ణ, మాజీ సర్పంచు చంద్రప్ప, కెంచు యాదవ్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శిలు శ్రీనివాసమూర్తి, సురేష్, నరసింహమూర్తి, జడ్పిటిసి ఉమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెంగళూరుకు వెళ్లిన ఉరవకొండ దేవాంగ పెద్దలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన దేవాంగ కుల పెద్దలు ఆదివారం బెంగళూరుకు వెళ్లారు. ఆంధ్ర, కర్నాటక దేవాంగ సంఘం ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికిగాను వారు బెంగళూరుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో దేవాంగ పెద్దలు సాదు వెంకటస్వామి, గోపాలం దత్తాత్రేయులు, ఎం.సి.నాగభూషణం, చంగల భోజరాజు, చంగల మహేష్, నిమ్మల వెంకటరమణ, కొమ్మసాని బాలచంద్ర, ముక్కర బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.



బెంగళూరుకు బయలుదేరిన ఉరవకొండ దేవాంగ పెద్దలు

## భారీ వర్షాలవల్ల పంట నష్టం జరుగకుండా జాగ్రత్తలు పాటించండి

**-తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, వ్యవసాయాధికారి జి.శుభకర్**

**-కోనాపురం, చిన్నముష్టూరులో వేరుశెనగ, కంది పంటల పరిశీలన**



కోనాపురం గ్రామంవద్ద వేరుశెనగ పంట పొలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, వ్యవసాయాధికారి జి.శుభకర్

**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కోనాపురం, చిన్నముష్టూరు గ్రామాల పరిధిలో ఖరీఫ్ పంట కాలంలో సాగులోవున్న వేరుశెనగ, కంది పంట పొలాలను ఆదివారం మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సందర్శించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా జిల్లాలో భారీ నుంచి, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించగా జిల్లా కలెక్టర్ ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వారు పంట పొలాలను సందర్శించి పంటనష్టం నివారణకు చేపట్టాల్సి న చర్యలను రైతులకు సూచించారు. తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఈ-పంట నమోదు కార్యక్రమం ఈనెల 10వ తేదీతో ముగుస్తుందని రైతులు పంటల వివరాలను రైతు సేవా కేంద్రంలో గడువులోపు నమోదు చేసుకోవాలని సూచించారు. సమయం తక్కువగా ఉండటంవల్ల వీఆర్‌వోలు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది కలిసి ఈ-పంట నమోదును పూర్తిస్థాయిలో గడువులోపు పూర్తిచేసి మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ పొలంలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, నీరు నిలువవుంటే పంటనష్టం జరుగుతుందన్నారు. వర్షపునీరు నిలువ ఉండకుండా బయటకు వెళ్లే మార్గం ఏర్పాటు చేసుకోవాలన్నారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. 45 నుండి 50 రోజుల మధ్య వయసుగల వేరుశెనగ పంటకు 200 కేజీల జిప్సంను చల్లుకుంటే కాయ నాణ్యతతోపాటు బరువు కలిగి ఉంటుందని దానివల్ల దిగుబడి గణనీయంగా పెంచుకోవచ్చున్నారు. వర్షం ఆగిన వెంటనే కంది తదితర పంటలపై యూరియాను పిచికారి చేసుకోవడంవల్ల పైర్లు ఆరోగ్యంగా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కె సిబ్బంది చిక్కన్న పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమావేశం

**- గోవధ అక్రమ రవాణ అరికట్టాలి....**

**- విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు డోన్ రవిచంద్ర....**



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డోన్ రవిచంద్ర

**కణేకల్లు, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**

హిందువులంతా ఐఖ్యంగా కలిసిమెలిసి ఉండడం వల్లనే హిందుత్వం నిలబడుతుందని అందరూ కలికట్టుగా ఉండాలని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డోన్ రవిచంద్ర అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ చిక్కనేశ్వరస్వామి కళ్యాణమండపం నందు విశ్వహిందూ పరిషత్ సమస్థ షష్టిపూర్తి ఉత్సవాలు మరియు హిందూ బంధవుల ఆత్మీయ సమావేశం ఈ సందర్భంగా గోపూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డోన్ రవిచంద్ర మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ అనే సంఘం మనకోసం, మన పిల్లల కోసం, హిందువుల కోసం పుట్టిందన్నారు. దీన్ని కాపాడుకోవడం మన అందరి భూజాలపైన ఉందన్నారు. ఈనాటి కాలంలో వేరే మతాలు కొన్ని చేస్తున్న హిందూ మతానికి వ్యతిరేకంగా చేస్తున్న పనులను హిందుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న పనులను, హిందుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న పనులను తిప్పి కిట్టాలంటే హిందు వులంతా ఏకంగా ఐక్యంగా ఉండాలన్నారు. గోవు మనకి తల్లి వంటిదని అలాంటి గోవును హిందువులంతా పూజించాలన్నారు. గో వదను అక్రమ రవాణాను కణేకల్లులో జరుగుతున్నాయని మా దృష్టికి రావడంతో చాలా వరకు గో అక్రమ రవాణా అరికట్టమన్నారు. విశ్వహిందూ పరిషత్ అంటే ఏ పదిమంది 20మంది కాదు సమస్త హిందువులంతా కలిస్తేనే విశ్వహిందూ పరిషత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ బజరంగ్దళ్ కో కన్వీనర్ కసాపురం రవి, కణేకల్లు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డోన్ రవిచంద్ర, ఉపాధ్యక్షులు దత్తా తిప్పేస్వామి, కార్యదర్శి బారిక నాగరాజు, గజ్జల శ్రీనివాస్, కె.చిక్కన్న, ఎక్స్ సర్పంచ్ మృత్యుంజయశాస్త్రి, గంగాధర, మీసాల రవి, నాగభూషణం, కార్యనిర్వాహకులు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## గురువుకు శిష్యుల సన్మానం....



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న శిష్యుడు తలారి రాజప్ప

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**

గురదేవోభవ అంటూ పథవి విరమణ సందర్భంగా శిష్యులు తలారి రాజప్ప, కటిక హనుమాంజిరావు తదితరులు సన్మానించారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ శనివారం పథవి విరమణ పొందారు. ఆదివారం పథవి విరమణ సన్మాన కార్యక్రమ సమావేశంను ఆ ఉపాధ్యాయుడి శిష్యులు ఏర్పాటుచేసి ఘనంగా సతీసమేతంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరైన ఆ ఉపాధ్యాయుని దంపతులను సన్మానించారు. ఆయనతో రాయదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యబోధన చేసిన శిష్యులు అనేక మంది నాగలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న తలారి రాజప్ప, రాయదుర్గం ఖజాన శాఖలో పనిచేస్తున్న హనుమాంజిరావు తదితర పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయన శిష్యులు, ఆయన సహుద్యోగులు, బంధువులు, మిత్రులు తదితరులు హాజరైన వారిని సత్కరించి పథవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## చదువుకునే వయస్సులో దుర అలవాట్లకు దూరంగా ఉండాలి

**బళ్లారి, సెప్టెంబర్01, ప్రభాతవార్త**

చదువుకునే వయస్సులో విద్యార్థులు దుర అలవాట్లకు దూరంగా ఉండాలని వీఎస్‌కే యూనివర్సిటీ ఛాన్సలర్ ఎస్.ఎన్.రుద్రేష్ తెలిపారు. యూనివర్సిటీ ఓపెన్ ఆడిటోరియంలో జాతీయ సేవా యోజన కోశం, యువసబలీకరణ-క్రీడాశాఖ, యూనివర్సిటీ సంయుక్తాధ్వర్యంలో ఆగస్టు 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగిన ఐదు రోజుల రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు-2024 ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులకు సృజనశీలత, ప్రతిభ, ఉత్సాహాన్ని నింపేందుకు ఇటువంటి వేదికలు ప్రముఖ పాత్ర వహిస్తాయని, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్ని భౌతికంగా, మానసికంగా సదృఢం చేస్తాయని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ కుమార్, డాక్టర్ మోహన్‌దాస్ తదితరులు ప్రసంగించారు. శిబిరంలో రాష్ట్రవ్యాప్తంగా 21 యూనివర్సిటీల నుంచి వచ్చిన 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. 10 వివిధ పోటీలు ఏర్పాటు చేయగా, మొదటిస్థానంలో సమగ్ర ప్రశస్తిని మంగళూరు యూనివర్సిటీ బృందం చేజిక్కించుకుంది. విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది.



రాష్ట్రస్థాయి యువజనోత్సవం ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వీఎస్‌కే యూనివర్సిటీ ఛాన్సలర్ ఎస్.ఎన్.రుద్రేష్

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లెలను కలసిన నూతన కమీషనర్

**పుట్టపర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**



మాజీమంత్రి పల్లెను సత్కరిస్తున్న మున్సిపల్ కమీషనర్ ప్రహ్లాద

కదిరి మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ పుట్టపర్తి మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా పదోన్నతిపై బదిలీ అయిన నూతన కమీషనర్ ప్రహ్లాద ఆదివారం పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతపురంలోని వారి నివాసంలో కమీషనర్ ప్రహ్లాద వారిని కలుసుకోగా, శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆయనకు సూచించినట్లు తెలిసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపాలిటీలో ప్రజా ప్రతినిధులతో పాటు, టిడిపి, బిజెపి, జనసేన నాయకుల సహకారంతో ప్రజలకు సేవలు అందించాలని వారు కోరారు.

## పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి




కలెక్టరేట్ ఎదుట నిరసనవ్యక్తం చేస్తున్న ఎస్‌టియు నాయకులు

**పుట్టపర్తి, ఆగస్టు 01, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానిన్న పునరుద్ధరించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్ రెడ్డి, కోనంకి చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ విధానాలకు వ్యతిరేకంగా ఓపిఎస్ విధాన్ని అమలు చేయాలంటూ జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనకార్యక్రమం నిర్వహజంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా పోరాటాలుచేస్తున్నప్పటికీ పాత పెన్షన్ విధాన్ని పునరుద ్ధరిస్తామని హామీలు ఇస్తున్నారే తప్ప అమలుపై మీనమేషాలు లెక్కవేస్తున్నారని ధ్వజమెత్తారు. పెన్షన్ అనేది బిక్ష కాదని, 25 నుండి 30 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసి పదవీ విరమణ అనంతరం గౌరవప్రదంగా జీవించాలంటే పాతపెన్షన్ విధానాన్ని అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ మరో కొత్త పెన్షన్ పథకం యుపిఎస్ విధానంను ఆగస్టు 22న క్యాబినెట్ ఆమోదంతో తీసుకువచ్చిందని, అవసరమైన రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని సూచించిందన్నారు. సిపిఎస్, జిపిఎస్, విధానాలకు కేంద్రం తీసుకువచ్చిన యూనిఫైడ్ పెన్షన్ విధానం (యుపిఎస్)కు ఎలాంటి తేడా లేదని, కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడే ఇలాంటి విధానాలను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కావున వెంటనే పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ శ్రీనివాసులు, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్‌నాయక్, పూర్వ రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మిప్రసాద్, జిల్లా కౌన్సిల్ ఎన్‌విఎన్ ప్రసాద్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్‌కుమార్, సుందర సుకుమార్, జిల్లాకార్యదర్శి రవిచంద్ర, జిల్లా కౌన్సిలర్ కిష్టప్ప, నరసింహమూర్తి, నాగేంద్ర, రామాంజి, వీర మహేశ్వర రవినాయక్, శంకర్‌నాయక్, శంకర్‌నారాయణ, సుధాకర్, కిష్టప్ప, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, నాగేంద్ర, రామచంద్రరాజు, చంద్ర, సురేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ అభిమానులచే స్వర్ణోత్సవ వేడుకలు....



బాలకృష్ణ అభిమానులచే స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ ముల్లంగి నందీష్

**బళ్లారి, సెప్టెంబర్01, ప్రభాతవార్త**

తెలుగు సినీ ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ 50 సంవత్సరాల సినీ జీవితం పురస్కరించుకుని జరుపుకుంటున్న స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నగరంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నగర మేయర్ ముల్లంగి నందీష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన నటసింహం నందమూరి బాలకృష్ణ ఎన్‌టీఆర్ తర్వాత అంతటి ఘనత పొందిన నట వారసుడిగా నందమూరి బాలకృష్ణ తెలుగు ప్రజల హృదయాల్లోకాకుండా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ అభిమానుల్ని సంపాదించుకున్నారని, 1974లో సినీ ప్రస్థానం ప్రారంభించిన నందమూరి బాలయ్య తండ్రికి తగ్గ వారసుడిగా ఎన్నో విజయవంతమైన సినిమాల్లో నటించి ఉత్తమ హీరోగా పేరుగాంచాడన్నారు. బళ్లారిలో ఎన్‌బీకే అభిమానుల సంఘం సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడం శ్లాఘనీయమని తెలిపిన ఆయన బళ్లారిలో తెలుగు-కన్నడ చలనచిత్రాలకు చెందిన హీరోల అభిమాన సంఘాలు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అభిమానులచే ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ నందీష్ ప్రారంభించారు. ఎన్‌బీకే సంఘం అధ్యక్షుడు బుజ్జప్ప, కన్వీనర్ ఎర్రిస్వామి, జూనియర్ ఎన్‌టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు బసవరాజ్, కె.వి.సత్యనారాయణస్వామి, జగన్‌మోహన్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, సత్యన్న, ఈరన్న, కొట్టాలపల్లి పంపాపతి, నందమూరి మోక్షాజ్ఞ సేవా సమితి సభ్యులతో పాటు ఇ.మల్లయ్య, నాగరాజు, కాసీంసాబ్, చెల్లగుర్కి కుబేర వందలాది మంది పదాధికారులు పాల్గొని అన్నదానం చేశారు.

